## 4,5 తరగతుల్లో ప్రవేశానికి 6న విద్యార్థుల ఎంపిక

**పూడూరు, జూలై 4, ప్రభాతవార్త :**
తెలంగాణ స్పోర్ట్స్ పాఠశాలలో 4,5 తరగతుల్లో ప్రవేశం కొరకు ఈ నెల 6వ తేదీన విద్యార్థులను ఎంపిక చేయడం జరుగుతుందని మండల విద్యాధికారి హరిశ్చంద్ర మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.పూడూరు మండలం పరిధిలోని వివిధ ప్రాథమిక పాఠశాలల్లో 4,5,తరగతుల్లో విద్యను అభ్యసిస్తున్న బాల,బాలికలు ఈ ఎంపికకు అర్హులని,పూడూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగే ఈవెంట్స్‌కు ఉదయం 9.30 గంటలకు హాజరు కావాలని వివరించారు.4వ తరగతిలో ప్రవేశం కొరకు 1.9.2014నుండి 31.8.2015 మధ్య జన్మించి 31.8.2023 నాటికి 8,9 సంవత్సరాలు కలిగి ఉండాలన్నారు.5వ తరగతిలో ప్రవేశం కొరకు 1.9.2013నుండి 31.8.2014 మధ్య జన్మించి 31.8.2023 నాటికి 9,10 సంవత్సరాలు కలిగి ఉండాలని సూచించారు.ఎంపికకోసం హాజరయ్యే విద్యార్థులు పాఠశాలలో చదువుతున్న బోనోఫైడ్‌తో పాటు ఆధార్‌కార్డు,కులం సర్టిఫికెట్,పాస్ ఫోటోలతో హాజరు కావాలని తెలిపారు.




## నేడు ఘట్‌కేసర్‌లో మంత్రి మల్లారెడ్డి పర్యటన

**ఘట్‌కేసర్, జూలై 4, ప్రభాతవార్త:** బుధవారం ఘట్‌కేసర్ మున్సిపల్ పరిధిలో రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి పర్యటిస్తున్నారని చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ తెలిపారు. మున్సిపల్ పరిధిలోని ఆరు వార్డుల పరిధిలో రోడ్లు, భవనాల శాఖ నిధులతో చేపట్టనున్న సిమెంట్‌రోడ్లు, మున్సిపల్ నిధులతో భూగర్భడ్రైనేజీ నిర్మాణ పనులకు మంత్రి కొబ్బరికాయలు కొట్టి శంకుస్థాపన చేస్తారని పేర్కొన్నారు. 1వవార్డులోని ఎన్‌ఎఫ్‌సీనగర్ సీ2 బస్టాప్ వద్ద భూగర్భడ్రైనేజీ, బి2 బస్టాప్ వద్ద సీసీ రోడ్డు, 2వ వార్డులో ఎన్‌ఎఫ్‌సీనగర్ రైల్వేగేటు వద్ద భూగర్భడ్రైనేజీ, హనుమాన్ దేవాలయ వద్ద సీసీ రోడ్డు, 3వ వార్డులోని ఎన్‌ఎఫ్‌సీనగర్ బి2 బస్టాప్ ఎదురుగా సీసీ రోడ్డు, 5వ వార్డు శివారెడ్డి గూడలో సీసీ రోడ్డు, 6వ వార్డులోని బస్‌టెర్మినల్ సమీపంలోని ఎంఎస్ బేకరీ వీధిలో సీసీ రోడ్డు, 14వ వార్డులోనొ బ్రూక్‌బాండ్‌కాలనీ, మున్సిపల్ కార్యాలయం పక్కన సీసీ రోడ్డు పనులకు మంత్రి మల్లారెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి శంకుస్థాపన చేస్తారని అందరూ పాల్గొని విజయవంతం చేయాలని చైర్‌పర్సన్ కోరారు.

# హకీంపేట్ ఎయిర్‌పోర్టులో


# రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఘన స్వాగతం

**-గవర్నర్ తమిళిసై, సిఎం కెసిఆర్,కేంద్ర,రాష్ట్ర మంత్రులు, ఎంపిలు,ఎమ్మెల్సీలు, కలెక్టర్, సిపి, ప్రముఖులు స్వాగతం పలికిన వైనం**

**-తిరిగి సాయంత్రం వీడ్కోలు పలికిన మంత్రి సత్యవతి రాథోడ్, జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి జూలై 4,ప్రభాతవార్త**
హకీంపేట్ ఎయిర్‌పోర్టులో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు మంగళవారం ఉదయం ఘన స్వాగతం లభించింది. ఢిల్లీ నుంచి రాష్ట్రపతి హైదరాబాద్ పర్యటన కోసం హకీంపేట్ ఎయిర్‌పోర్టుకు వైమానికి ప్రత్యేక విమానంలో ఉదయం చేరుకున్నారు. రాష్ట్రపతి రాక సందర్భంగ పలువురు ఘనంగ స్వాగతం పలకటానికి హకీంపేట్ ఎయిర్‌పోర్టుకు విచ్చేయటం జరిగింది. మేడ్చల్ జిల్లా పరిధిలోని హకీంపేట్ ఎయిర్‌పోర్టుకు రాష్ట్రపతికి ఘనంగ స్వాగతం పలకటానికి రాష్ట్ర గవర్నర్ తమిళిసై, సిఎం కెసిఆర్,కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, సిఎస్ శాంతికుమారి, పలువురు రాష్ట్ర మంత్రులు సత్యవతి రాథోడ్, మహమూద్ అలీ, సిహెచ్ మల్లారెడ్డి, పి.సబితాఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్‌యాదవ్, రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్, నగర మేయర్ విజయలక్ష్మి, రాష్ట్ర డిజిపి అంజనీకుమార్, మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్, సైబరాబాద్ సిపి స్టీఫెన్ రవీంద్ర, రాజ్యసభ సభ్యులు సంతోష్‌కుమార్, ఎమ్మెల్సీ,విప్ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి, త్రివిధ దళాల అధికారులు రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఘనంగ స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు. ఆ తరువాత హకీంపేట్ ఎయిర్‌పోర్టు నుంచి బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంకు రాష్ట్రపతి బయలు దేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి, ఆర్‌డిఓ రవి, పలువురు ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**..సాయంత్రం ఎయిర్‌పోర్టులో రాష్ట్రపతికి ఘనంగా వీడ్కోలు పలికిన మంత్రి సత్యవతిరాథోడ్,కలెక్టర్ అమోయ్‌కుమార్**
..హకీంపేట్ ఎయిర్‌పోర్టులో మంగళవారం సాయంత్రం భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు రాష్ట్ర మంత్రి సత్యవతిరాథోడ్, మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్‌లు, పలువురు ఉన్నతాధికారులు ఘనంగ వీడ్కోలు పలికారు. హైదరాబాద్‌లో నిర్వహించిన అల్లూరి సీతరామరాజు 125వ జయంతి సందర్భంగ ఉత్సవాల కార్యక్రమంలో రాష్ట్రపతి పాల్గొనటం జరిగింది. మంగళవారం సాయంత్రం ఆ కార్యక్రమాన్ని ముగించుకుని తిరిగి అక్కడి నుంచి హకీంపేట్ ఎయిర్‌పోర్టుకు సాయంత్రం 6గంటల సమయంలో హెలికాప్టర్‌లో హకీంపేట్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. ఈ సందర్భంగ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రత్యేక వైమానిక విమానంలో ఢిల్లీ బయలు దేరుతున్నందున రాష్ట్రమంత్రి సత్యవతిరాథోడ్, మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్, పలువురు ఉన్నతాధికారులు ఆమెకు ఘనంగ వీడ్కోలు పలికారు. ఆ తరువాత హకీంపేట్ నుంచి రాష్ట్రపతి ద్రౌపదిముర్ము ఢిల్లీకి వైమానికి విమానంలో బయలు దేరారు.



రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు స్వాగతం పలుకుతున్న సిఎం కెసిఆర్, గవర్నర్ తమిళిసై, ఉమ్మడి జిల్లా మంత్రులు మల్లారెడ్డి, సబితాఇంద్రారెడ్డి, తదితరులు



హకీంపేట్ ఎయిర్‌పోర్టుకు విచ్చేసిన రాష్ట్రపతి ద్రౌపదిముర్ముకు ఘనంగ స్వాగతం పలికిన గవర్నర్ తమిళిసై, సిఎం కెసిఆర్,కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, పలువురు మంత్రులు,సిఎస్, కలెక్టర్,సిపి తదితరులు

## దొడ్డి కొమరయ్య వర్ధంతి



**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**
తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య అని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం తెలంగాణ అమరవీరుడు దొడ్డి కొమరయ్య 77వ వర్ధంతి వేడుకలు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు.జిల్లా కలెక్టర్ దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర సాధించుకున్న తరువాత మహనీయులను గౌరవించుకుంటున్నామని అందులో భాగంగా దొడ్డి కొమురయ్య వర్ధంతిని అధికారంగా జరుపుకుంటున్నామని అన్నారు.అమరుల ఆశయ సాధనకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కలిసికట్టుగా పనిచేసి తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా మార్చుకుందామన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి పాటుపడుతుందన్నారు.విద్య,ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఆశయ సాధన దిశగా ముందుకు సాగాలని అన్నారు.బిసి కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్ మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత మహనీయులను స్మరించుకోవడం జరుగుతుందన్నారు.ఇందులో భాగంగా దొడ్డి కొమరయ్య వర్ధంతిని అధికారికంగా జరుపుకుంటున్నామన్నారు.దొడ్డి కొమరయ్యతో పాటు తెలంగాణ సాయుధ పోరాటంలో అమరులైన చాకలి ఐలమ్మ,కొమరం భీమ్ జయంతి ఉత్సవాలను జరుపుకోవడం జరుగుతుందని వీరి స్ఫూర్తికి గాను విగ్రహాలను కూడా ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందన్నారు.ఒక కులానికి కాకుండా సమాజం కోసం పోరాడిన వారి చరిత్రను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం గొల్ల కురుముల అభివృద్ధి కోసం పెద్ద ఎత్తున 11 వేల కోట్లు కేటాయించి గొర్రెల పంపిణీ కార్యక్రమంలో చేపట్టడం జరుగుతుందన్నారు.వెనుకబడిన తరగతుల వారికి 300పై చిలుకు గురుకులాలను ఏర్పాటు చేసి మంచి విద్యను అందించడం జరుగుతుందని బిసి కుల వృత్తుల వారికి ప్రోత్సహించేందుకు ఆర్థిక సాయం అందించడం జరుగుతుందన్నారు.ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల రమేష్,జిల్లా అదనపు కలెక్టర్, లింగ్యా నాయక్,షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి మల్లేశం,సహాయ బిసి సంక్షేమ శాఖ అధికారి భీమరాజు,బిసి కుల సంఘాల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## యువత జీవితాలను బలితీసుకుంటున్న మాదకద్రవ్యాలు -డీడబ్ల్యూఓ లలితకుమారి




అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న డీడబ్ల్యూఓ లలితకుమారి

**వికారాబాద్,జులై 04, ప్రభాతవార్త:**
యువత, విద్యార్థుల జీవితాలను మాదక ద్రవ్యాలు బలితీసుకుంటున్నాయని డీబ్ల్యూఓ కె.లలితకుమారి అన్నారు. మంగళవారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని మహిళా శిశు దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని సిద్ధార్థ జూనియర్ కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్యతిథిగా హాజరై మాట్లాడారు. మాదక ద్రవ్యాల నిర్మూలన సమష్టి కృషితోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. పిల్లలు చెడు అలవాట్లకు బానిసలు కాకుండా నిరంతరం పర్యవేక్షించాల్సిన బాధ్యత తల్లిదండ్రులదేనని అన్నారు. డ్రగ్స్ వినియోగాన్ని నిర్మూలించేందుకు విద్యార్థులు, యువతలో చైతన్యం తీసుకురావాల్సిన అవసరముందన్నారు. మాదక ద్రవ్యాల వినియోగంతో ఏటా అనేక మంది వారి జీవితాలను అర్ధాంతరంగా ముగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్నేహితుల ద్వారానే విద్యార్థులు, యువత డ్రగ్స్‌కు అలవాటు పడుతున్నారని, క్రమేపీ వ్యసనపరులుగా మారుతారని పేర్కొన్నారు. మిత్రుల ఎంపికపై ఆచి తూచి వ్యవహరించాలని, సోషల్ మీడియా వినియోగంపై జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సోషల్ మీడియాను సద్వినియోగం చేసుకుంటే ఉన్నత స్థాయి ఉద్యోగాలు సంపాదించవచ్చని అన్నారు. మాదక ద్రవ్యాలకు బానిసలైన వారిపై చిన్నచూపు చూడడం తగదన్నారు. వికారాబాద్ జిల్లాను మాదకద్రవ్య రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. మాదక ద్రవ్యాలు వినియోగిస్తున్న వారిని గుర్తించి, రీహాబిలిటేషన్ సెంటర్ కు తరలిస్తే, వారిలో మార్పు వస్తుందని చెప్పారు. ఎక్సైజ్ సూపరింటెండెంట్ నవీన్‌చంద్ర మాట్లాడుతూ, సమాజాన్ని పట్టి పీడిస్తున్న భూతం మాదక ద్రవ్యమన్నారు. ప్రజల్లో మార్పుతోనే దీనిని నిర్మూలించ వచ్చని చెప్పారు. మాదక ద్రవ్యాల వినియోగంతో నేరాలు పెరుగుతున్నాయన్నారు. గంజాయి, నల్ల మందు, కొకైన్, ఇతర మాదక ద్రవ్యాలు జిల్లాలో ఎక్కడైనా లభించినట్లు తెలిస్తే, పోలీసులకు వెంటనే సమాచారమివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ స్టాటిస్టికల్ ఆఫీసర్ చంద్రశేఖర్, పట్టణ సిఐ టంగుటూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## చెరువులో పడి యువతి ఆత్మహత్య

**మేడ్చల్, జులై 4. ప్రభాతవార్త :** కంపనీలో పై అధికారుల వేదింపులతో అవమానానికి గురై ఓ యువతి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. మృతురాలి కుటింబీకులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం నిజామాబాద్ జిల్లా, కొమ్మరిపల్లి గ్రామానికి చెందిన గోసంగి నర్సింహులు గత కొంత కాలం క్రితం మేడ్చల్‌కు వలస వచ్చి వెంకట్రామయ్య కాలనీలో నివాసముంటున్నాడు. కాగా అతని కూతురు స్వప్న (19) స్థానిక రాణే ఇంజన్‌వాల్వ్ కంపనీలో వర్కర్‌గా గత మూడు సంవత్సరాలుగా పని చేస్తుంది. కాగా ఈ నెల 3వ తేది సోమవారం రోజున యదావిదిగా కంపనీకి వెళ్లి సాయంత్రం ఇంటికి వచ్చింది, మంగళవారం ఉదయం గుడికి వెళ్లివస్తానని చెప్పి ఇంటి నుండి వెళ్లిన ఆమె తిరిగి రాకపోవడంతో ఆమె ఫోన్‌కు కుటుంబీకులు ఫోన్ చేశారు. గుర్తు తెలియని వ్యక్తి ఫోన్ ఎత్తి మాట్లాడి మీ కూతురు మేడ్చల్ చెరువులో పడి పోయి మృతి చెందిందని తెలిపాడు. వెంటనే అక్కడికి వెళ్లి చూడగా ఆమె చెరువులో మృతి చెంది ఉంది. కాగా గత కొన్ని రోజులుగా కంపనీకి చెందిన కొంతమంది ఆమెను వేదింపులకు గురి చేస్తున్నారని, రాత్రి సమయంలో కూడ ఆమెను కంపనీలో పని చేయాలని చెప్పడంతో వారి వేదింపులు బరించలేకనే ఆమె ఆత్మహత్య చేసుకుందని తండ్రి నర్సింహ్మ, కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేయగా మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## విద్య, వైద్య శాఖల పనితీరుపై మండిపడ్డ సభ్యులు

**-తక్షణ చర్యలు చేపడతామని మంత్రి సబితాఇంద్రారెడ్డి హామీ -తూతూ మంత్రంగా కొనసాగిన జిల్లా పరిషత్ సమావేశం**



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సబితాఇంద్రారెడ్డి



సమావేశంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు,అధికారులు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్‌జూలై 4(ప్రభాతవార్త)**
విద్య వైద్య శాఖల పనితీరుపై సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు.రంగారెడ్డి జిల్లాలో ఎక్కడ చూసిన ప్రభుత్వ ఆసుపత్రులు, పాఠశాల్లో అరకొర వసతుల కారణంగా ప్రజలు, విద్యార్థులు అనేక ఇక్కట్ల పాలవుతున్నారని ఈ విషయంలో ప్రభుత్వం గాని సంబంధిత అధికారులు ఏలాంటి చర్యలు చేపట్టడం లేదని గురువారం జరిగిన జిల్లా పరిషత్ సమావేశంలో మంచాల, కందుకూర్,తలకొండపల్లి, అబుల్లాపూర్‌మెట్ తోపాటు పలు మండలాల జడ్పీటిసి, ఎంపిపి సభ్యులు సభలో ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లాలో ఎక్కడ చూసిన ప్రభుత్వ ఆసుపత్రులు భవనాలు అధ్వాన స్థితిలో ఉన్నాయని భవనాల మర్మతులు చేపట్టక పోవడంతో ఆనేక మండల కేంద్రాలు గ్రామాల్లో ఉన్న ఆరోగ్య కేంద్రాలు వర్షాలు వస్తే బురుద మయంగా మారుతున్నాయని రోగులకు అందవల్సిన సదుపాయాలు కూడా సరిగా లేక పోవడంతో గ్రామీణ ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని సభ్యులు విచారం వెలిబుచ్చారు.ఆసుపత్రుల్లో మందులు సిబ్బంది కొరత కారణంగా రోగులకు సకాలంలో వైద్యం అందడ లేదని తలకొండ పల్లి జడ్పీటిసి సభ్యుడు ఉప్పల వెంకటేశ్, అబ్దుల్లాపూర్‌మెట్ జడ్పీటిసి సభ్యుడు బి దాసు, మొయినాబాద్ ఎంపిపిలు ఆరోపించారు.ఎప్పుడో నిర్మించిన ఆసుపత్రులు భనాలను కనీసం మర్మతుల కోసం ఎందుకు పట్టించుకోవడం లేదని కందుకూర్ ఎంపిపి మందజ్యోతిలు సభలో ప్రశ్నించారు.ఆసుపత్రులో చికిత్స కోసం వెళ్లి ప్రజలు అక్కడ ఉండాలంటే నిరాకరిస్తున్నారని జ్యోతి అభిప్రాయపడ్డారు.ఇక ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి కూడా దయనీయంగా మారిందని పలు మండలాల సభ్యులు ఆరోపించారు. ప్రభుత్వ పాఠశాల్లో కనీస సదుపాయాలు లేక పోవడంతో విద్యార్థుల ఉత్తీర్ణత కూడా ఈ సారి జిల్లాలో పడి పోయిందని, ముఖ్యంగా కస్తూర్బా గిరిజన పాఠశాల్లో ఈ సమస్యల మరింత అధికమవుతుందని పలువురు జడ్పీటీసి సభ్యులు సభ దృష్టికి తెచ్చారు.ఈ సమస్యను పరిష్కరించడంలో జిల్లా అధికారులు తక్షణ చర్యలు చేపట్టడం ఖాలీలు ఉన్న పాఠశాల్లో ఉపాధ్యాయులును నియమించడం అరకొర సమస్యలు ఉన్న పాఠశాల్లో వెంటనే సదుపాయాలు కల్పించడానికి ఎందుకు నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని పలువురు సభ్యులు అధికారులను ప్రశ్నించారు. జిల్లాలో రోడ్లు సరిగా లేక పోవడంతో ప్రమదాలకు గురి కావడం జరుగుతుందని. ప్రమదాలు జరగకుండా చర్యలు చేపట్టాని సభ్యులు ఆర్‌అండ్‌బి ఇఇపిఆర్ అధికారులను కోరారు. రోడ్డు మర్మతులు పూర్తి స్థాయిలో చేపట్టి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటామని అధికారులు సభలో వివరించారు.

**వైద్యం విద్య శాఖల పనితీరును చక్కబరుస్తాము సబితారెడ్డి**
రంగారెడ్డి జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం మంగళవారం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ తీగల అనితాహరినాద్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి మంత్రి పి సబితాఇంద్రారెడ్డి ముఖ్యఅతిదిగా పాల్గొని మాట్లాడారు. అర్బన్ ప్రాంతాలతోపాటు, గ్రామీణ ప్రజలకు రా ష్ట్ర ప్రభుత్వం బస్తీ దవఖానలు అందుబాటులోకి తేవడం జరిగిందని మంత్రి సభలో పేర్కోన్నారు. జిల్లా వ్యాప్తంగా కంటి వెలుగు కార్యక్రమం కింద అన్ని గ్రామాలు బస్తీల్లో పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. అనేక మందికి కంటి అద్దాల తోపాటు తగిన పరికరాలు అందించామని మంత్రి ఈ సందర్భంగా గుర్తుచేశారు.ఆరోగ్య మహిళా ద్వారా ప్రతి మంగళవారం కేవలం మహిళలకే పరిక్షలు నిర్వహించి మెరగైన వైద్య సేవలు అందిస్తున్నామని ఆమే వివరించారు.విద్యా శాఖపై చర్చిస్తు మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా జిల్లాలో మొదటి విడుతలో నాలుగు వందల 64 ప్రభుత్వ పాఠశాలలను ఎంపిక చేసి విద్యార్థులకు కావల్సిన వసతులు మర్మతులు చేపట్టడం జరుగుతుందని ప్రభుత్వ పాఠశాల్లో ఆంఘ్లా భాషలో బోదన జరుగుతుందని తెలిపారు. ప్రవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చి దిద్దడం జరిగిందని 8,9, 10 తరగతి విద్యార్థులకు డిజిటల్ తరగతుల ద్వారా బోధించేందుకు కృషి చేయడం జరుగుతుందని ఆమే అన్నారు. ఉపాధ్యాయులు కొరత లేకుంగా చర్యలు చేపడుతామన్నారు. గ్రామీణ అబి. వృద్ధి శాఖ పై చర్చిస్తు జిల్లాలో అర్హులైన వారికి ఆసర పింఛన్లు అందజేయడం జరిగింది. మిగితా వారికి కూడా ఫించన్లు పంఫిణి చేసా్తమన్నారు. గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి సభ్యులకు తెలిపారు.దొడ్డి కొమరయ్య వర్ధంతి సందర్భంగా సభలో ఆయనకు నివాళులు అర్పించారు. ఇటీవల మరణించిన తెలంగాణ గిడ్డంగుల సంస్థ చైర్మన్ సాయిచంద్‌కు మౌనం పాటించి నివాళులు అర్పించారు. ఈ సమాశంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతీక్ జైన్ జిల్లా ప్రజాపరిషత్ సిఇవో దిలప్‌కుమార్, కోఆప్షన్ సభ్యులు జడ్పీటిసిలు ఎంపిపిలు జిల్లా వివిధ శాఖల అధికారులు పాల్గోన్నారు

## ఈవీఎంలు, వీవీ ప్యాట్స్‌లపై అవగాహన కార్యక్రమం




. వీవీ ప్యాట్స్‌లపై అవగాహన కల్పిస్తున్న కలెక్టర్.

**రంగారెడ్డిజిల్లా ప్రతినిధి, హైదరాబాద్, జూలై 04, (ప్రభాతవార్త) :**
సాధారణ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మంగళవారం రంగారెడ్డి జిల్లా రాజేందర్‌నగర్‌లోని ఈవీఎం గోడౌన్‌లో ఎఫ్‌ఎల్‌సీ పూర్తి చేసిన ఈవీఎంలు వీవీ ప్యాట్స్‌పై మాక్ పోల్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఇసీఎల్ ఇంజనీర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ హరీష్ వారి సమక్షంలో మాక్ పోల్ నిర్వహించి, పలువురి సందేహాలను నివృత్తి చేశారు. పోలింగ్ ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఈవీఎంలు వీవీ ప్యాట్స్‌పై మాక్ పోల్ ఏర్పాటు చేశామన్నారు. ప్రశాంత వాతావరణంలో పూర్తి పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేందుకు సహకరించాలని రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. పోలింగ్ సందర్భంగా పాటించాల్సిన నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, ఎన్నికల విభాగం అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టరేట్ ఎదుట ఎబివిపి విద్యార్థుల ధర్నా


**మేడ్చల్ జిల్లా ప్రతినిధి జూలై 4, ప్రభాతవార్త**
మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ముందు అఖిల భారత విద్యార్థి పరిషత్ (ఎబివిపి) విద్యార్థి నాయకులు ధర్నా చేసి ఆందోళన వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న ఫీజురియంబర్సుమెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని, పాఠశాలల్లో వసతులు,సౌకర్యాలు కల్పించాలని ఎబివిపి నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ముందు ఎబివిపి నాయకులు విద్యారంగ సమస్యలపై ధర్నా చేసి ఆందోళన వ్యక్తం చేసి ప్రభుత్వ తీరుపై ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగ ఎబివిపి కూకట్‌పల్లి విభాగ్ కన్వీనర్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఆత్మకూరు శ్రీనాథ్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న ఫీజురియంబర్సుమెంట్,స్కాలర్‌షిప్స్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగ కలెక్టరేట్‌ల వద్ద ఆందోళనలు,ధర్నాలు ఎబివిపి నిర్వహిస్తుందన్నారు. ప్రభుత్వం సకాలంలో ఫీజురియంబర్స్‌మెంట్,స్కాలర్‌షిప్స్ రాకపోవటం కారణంగ మెనేజ్‌మెంట్స్ ఫీజు చెల్లించిన తరువాతనే సర్టిఫికెట్స్ ఇస్తామంటూ విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. ఎంతో మంది పేద విద్యార్థులు ఉండి ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని ప్రభుత్వం స్పందించి ఫీజురియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్స్ నిధులు వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పాఠశాలల్లోనూ ఉపాధ్యాయుల కొరత, సౌకర్యాలు, వసతులు సరిగ్గా లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం విద్యను నిర్వీర్యం చేస్తుందని సుమారు 5,300కోట్ల రూపాయల ఫీజు రియంబర్సుమెంట్,స్కాలర్‌షిప్స్ నిధులు పెండింగ్‌లో ఉన్నట్లు వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.రాష్ట్రంలో ఖాళీగ ఉన్న అద్యాపక పోస్టులను భర్తీ చేయాలన్నారు. అక్రమంగ ఇష్టానుసారంగ ఫీజులు వసూల్ చేస్తున్న కార్పోరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆ తరువాత కలెక్టరేట్‌లో ఎఓను కలిసి విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరటం జరిగిందని, ప్రభుత్వం స్పందించకుంటే ఎబివిపి ఆందోళన కార్యక్రమాన్ని చేపడుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు ఉప్పల్ కన్వీనర్ అఖిల్‌సింగ్, స్టేట్ ఎక్జుక్యూటీవ్ మెంబర్స్, మనోహర్, నగర కార్యదర్శులు భాను, ఉమేశ్, అవినాష్, ఆకాష్, గోపాల్, రాఘవేంద్ర, గణేశ్, అజీజ్, మోక్ష సంజయ్, సతీష్, తదితరులు పాల్గొన్నారు. కలెక్టరేట్ వద్ద ఎబివిపి విద్యార్థుల ధర్నాను పురస్కరించుకుని శామీర్‌పేట పోలీసులు ముందస్తుగానే భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు.



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద ఎబివిపి విద్యార్థులు ధర్నా చేసిన దృశ్యం

## సాయిబాబాను దర్శించుకున్న మంత్రి మల్లారెడ్డి

**ఘట్‌కేసర్, జూలై 4, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడ వెంకటాద్రిటౌన్‌షిప్‌పేజ్-3లోని శ్రీసాయిబాబా ఆలయాన్ని మంగళవారం రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి సందర్శించారు. బాబా ఆలయం 16వ వార్షికోత్సవం సందర్భంగా జరిగిన గురుపౌర్ణమి వేడుకలకు ఆలయ వ్యవస్థాపకులు-సర్పంచ్ బైరు రమాదేవి రాములుగౌడ్ దంపతులు మంత్రిని ఆహ్వానించారు. ఈమేరకు మంత్రి మల్లారెడ్డి ఆలయానికి చేరుకొని సాయిబాబాను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేయగా అర్చకులు రాంబాబు ఆయన ఆశీర్వచనం అందించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈసందర్భంగా సర్పంచ్ దంపతులు మంత్రిని శాలువాతో సన్మానించారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ కుర్ర మహేందర్‌గౌడ్, మండల బీఆర్‌ఎస్ మహిళా అధ్యక్షురాలు మంగమ్మ, గ్రామ పార్టీ అధ్యక్షులు చింతపంటి లింగం యాదవ్, వార్డుసభ్యులు బైరు లక్ష్మణ్‌గౌడ్, మంద స్వామిదాస్, నాయకులు సందీప్‌రెడ్డి, నర్సింగ్, విఘ్నేష్‌గౌడ్, సంతోష్‌గౌడ్, విజయ్, సుధాకర్, రాముగౌడ్ పాల్గొన్నారు.



చౌదరిగూడ వెంకటాద్రిటౌన్‌షిప్‌లో సాయిబాబా పూజలో పాల్గొన్న మంత్రి మల్లారెడ్డి

## ఎంఈఓను వెంటనే సస్పెండ్ చేయాలి : ఎమార్పీఎస్



సమావేశంలో మాట్లాడుతున్న ఎమార్పీఎస్ నాయకులు

**తలకొండపల్లి జూలై4,ప్రభాతవార్త :** సమస్యలు పట్టించుకొని తలకొండపల్లి మండల ఎంఈఓను వెంటనే సస్పెండ్ చేయాలని నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న ప్రైవేట్ స్కూళ్ల పర్మిషన్ రద్దు చేయాలని ఎంఎస్ఎఫ్,ఎమార్పిఎస్ నాయకులు డిమాండ్ చేశారు.మంగళవారం తలకొండపల్లి మండల డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ భవన వేదికగా ఎంఎస్ఎఫ్, ఎమ్మార్పిఎస్ అనుబంధం సంఘాల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... తలకొండపల్లి మండలంలో ఉన్న ప్రైవేట్ స్కూళ్లలో నిబంధనలకు విరుద్ధంగా ఇష్టారాజ్యంగా కొనసాగిస్తున్నారని 550 మంది విద్యార్థులు ఉన్న స్కూల్లో 2 టాయిలెట్స్ ఉన్నాయి అంటేనే ప్రైవేట్ స్కూళ్ల పరిస్థితి ఎలా ఉందో ఆర్థమైతుందని విద్య అర్హత లేని ఉపాధ్యాయులు,మౌలిక వసతులు లేని ప్రైవేట్ స్కూలు విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూల్ చేస్తున్నారని ఇదే పరిస్థితిపైన ఎంఈఓను అడిగేతే అవి ఎప్పటి నుండో కొనసాగుతున్నాయి. ఇప్పుడు ఏంచేద్దాం అని బదులియడం సిగ్గుచేటు అని పేర్కొన్నారు.సమస్యలు పరిష్కరించని ఇలాంటి అసమర్థ ఎంఈఓను వెంటనే విధుల నుండి తొలగించి నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న స్కూళ్ల లైసెన్స్ రద్దు చేయాలి డీఈఓకు విజ్ఞప్తి చేస్తూ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కిరన్ పూలే ,ఎమార్పిఎస్ మండల అధ్యక్షుడు,మండల సీనియర్ నాయకులు నారాయణ ,ఎంఎస్ఎఫ్ నాయకులు మహేష్,శివరాజ్,శివ,సురేష్,కుమార్,అనిల్ ,రాజు, వంశీ,తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధితో పేదలకు ఎంతో మేలు



లబ్ధిదారుడికి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

**తలకొండపల్లి జూలై4,ప్రభాతవార్త :** సిఎం సహాయనిధితో పేదలకు ఎంతో మేలు జరుగుతుందని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పేర్కొన్నారు.మంగళవారం తలకొండపల్లి మండల పరిధిలోని చెన్నారం గ్రామపంచాయతీకి చెందిన గుద్దేటి నరసింహకు మంజూరైన సిఎం సహాయనిధి చెక్కు 24 వేల రూపాయలను ఎమ్మెల్యే అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరూ సిఎం సహాయనిధి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి,చెన్నారం సర్పంచ్ స్వప్న భాస్కర్ రెడ్డి,మండల నాయకులు,ప్రజాప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## గురుశిష్యులు కలిసిన శుభవేళ

### -ప్రియ శిష్యునితో మాజీ ఎమ్మెల్యే మాట మంతి



తాటిగడ్డ తండాలో లక్ష్మణ్ నాయక్‌తో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి

**నందిగామ జూలై4,ప్రభాతవార్త :** తన వీరాభిమాని,ప్రియ శిష్యుడైన జెట్టావత్ లక్ష్మణ్ నాయక్‌ను బుధవారం షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి కలవడంతో తాటిగడ్డ తండాలో ప్రత్యేకత చోటు చేసుకుంది. శంషాబాద్ నుండి దూస్‌కల్ వెళ్తున్న మాజీ ఎమ్మెల్యే మార్గమధ్యలో ఉన్న తాటిగడ్డ తండాలో ఉన్న లక్ష్మణ్ నాయక్ ఇంటికి వచ్చారు. తన అభిమాన నేత ఇంటికి రావడంతో లక్ష్మణ్ సాదరపూర్వకంగా స్వాగతం పలికారు.ఇరువురు గురు శిష్యులు గంటసేపు మాట మంతి జరిపారు.తేనీటి విందు అనంతరం మాజీ ఎమ్మెల్యే దూస్‌కల్ వెళ్లారు.ఈ నెల 7వ తేదిన జరుపతలపెట్టిన శుభకార్యం ఏర్పాట్లపై మాజీ ఎమ్మెల్యే మట్లాడి వెళ్లినట్లు లక్ష్మణ్ నాయక్ తెలిపారు.

### యువత స్వయం సంవృద్ధి దిశగా సాగాలి : వీర్లపల్లి

**నందిగామ జూలై4,ప్రభాతవార్త :** నిరుద్యోగ యువతి ,యువకులు స్వయం సంవృద్ధి దిశగా ముందుకు సాగాలని టిపిసిసి ప్రధాన కార్యదర్శి కార్యాలయం సమీపంలో నందిగామ సింగిల్ విండో డైరెక్టర్ ఎంబడి అంజియాదవ్ ఏర్పాటు చేసిన టి పాయింట్‌ను వీర్లపల్లి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు కొమ్ము కృష్ణ,చంద్రాపాల్ రెడ్డి,దేపల్లే కుమారస్వామి గౌడ్,సింగిల్ విండో డైరెక్టర్ కుందారం వెంకట్ రెడ్డి,కాంగ్రెస్ ఎస్టీసేల మండల అధ్యక్షుడు పాత్లవత్ శ్రీను నాయక్,తదితరులు పాల్గొన్నారు.

## సిపిఆర్‌తో ప్రథమ చికిత్స చేయాలి

**కీసర జూలై4,ప్రభాతవార్త :** గుండెనొప్పితో బాధపడుతున్న వారికి సిపిఆర్ చేసి కాపాడవచ్చని సర్పంచ్ ఆకిటి మహేందర్ రెడ్డి సూచించారు.మంగళవారం కీసర మండల పరిధిలోని గోదుమకుంట గ్రామంలో సర్పంచ్ ఆకిటి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గుండెపోటు ,గుండెనొప్పి సంభవించినప్పుడు ప్రాథమిక చికిత్స చేయవలసిన విధానంపై సిపిఆర్ ప్రథమ చికిత్సపై అవగాహన సదస్సు కార్యక్రమ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గుండే నొప్పి వచ్చినప్పుడు సిపిఆర్ చేసి బ్రతికించాలని ఎలా సిపిఆర్ చేయాల్లో అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సోమని ఆంజనేయులు,ఎంపిటిసి మంచాల కిరణ్ జ్యోతి ప్రవీణ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి బి.సురేష్ రెడ్డి,వార్డు సభ్యులు పుట్ట బాలరాజు గౌడ్,చీర శేఖర్,కురుమ చీర రజితశ్రీ,మహేష్,కురుమ సామల ప్రేమ్‌నాథ్ రెడ్డి,తాండూరి సంధ్య,దశరథ గౌడ్,నాచారం పద్మ, యాదగిరి గౌడ్,మంచాల స్వరూప,మంచలా పెంటయ్య,జంగం శివ యాదవ్,కో ఆప్షన్ సభ్యులు,స్టాండింగ్ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



గ్రామస్థులకు సిపిఆర్‌పై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

# గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలి



తలకొండపల్లిలో సమ్మె వాల్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

**తలకొండపల్లి జూలై4,ప్రభాతవార్త :** తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసి ఆధ్వర్యంలో ఈనెల 6వ తేది నుంచి రాష్ట్రవ్యాప్తంగా తలపెట్టిన సమ్మెకు సంబంధించిన నోటిసును స్థానిక తలకొండపల్లి ఎంపిడిఓ కార్యాలయంలో అందజేశారు.ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ గుమ్మడి కురుమయ్య మాట్లాడుతూ...గ్రామపంచాయతీ పరిధిలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులను పర్మినెంట్ చేయాలని జివో నెంబర్ 60 ప్రకారం వేతనాలు పెంచాలని మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని కారొబార్ బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శిగా నియమించాలని అనేక ఇతర సమస్యల పరిష్కరించాలని కోరుతూ ఐడి యాక్టు 1947 సెక్షన్ 22 అనుసరించి సిఐటియు ,ఏఐటియుసి, టిజి కేబియు ,ఐఎఫ్‌టియు సంఘాల జేఏసి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 6వ తేది నుంచి స్థానిక మండల కేంద్రాల్లో సమ్మె చేస్తున్నట్లు తెలిపారు.ఇట్టి సమ్మెకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు కానుగుల వెంకటయ్య,పెంటయ్య,జిపి మండల అధ్యక్షులు బేగరి యాదమ్మ,జిపి మండల కమిటీ సభ్యులు అలివేల జంగమ్మ, వెంకటమ్మ,అనిల,అలివేలు,తదితరులు పాల్గొన్నారు.



సమ్మె నోటిసులను ఎంపీవోకు అందజేస్తున్న అల్లి దేవేందర్

**షాబాద్, జూలై 4, ప్రభాతవార్త :** గ్రామపంచాయతీ కార్మికుల సేవలను గుర్తించి ప్రభుత్వం వారికి కనీస వేతనాలు చెల్లించాలని సీఐటీయూ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికుల సమ్మె నోటీసును మంగళవారం ఎంపీవో హన్మంత్‌రెడ్డికి అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రభుత్వం కార్మికుల డిమాండ్లను నెరవేర్చే వరకు ఈ నెల 6న సమ్మె చేయనున్నట్లు తెలిపారు. గ్రామపంచాయతీ కార్మికులు తక్కువ వేతనంతో పనిచేస్తున్నారని, ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల శ్రమను గుర్తించడం లేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని అనేక గ్రామపంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం అవార్డులు ఇచ్చిందని, అవార్డు రావడానికి గ్రామపంచాయతీ కార్మికుల శ్రమ వెలకట్టలేనిదన్నారు. గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఈఎస్ఐపీఎఫ్ సౌకర్యం కల్పించాలని, ప్రమాద బీమాతో పాటు తదితర డిమాండ్లను నెరవేర్చాలని సమ్మె చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే 51వ జీవోను రద్దు చేయాలని, మల్టిపర్పస్ విధా నాన్ని రద్దు చేయాలన్నారు. ఈకార్యక్రమంలో షాబాద్ గ్రామపంచాయతీ యూని యన్ నాయకులు నరసింహా, బీమయ్య, సుగుణమ్మ, అనంతయ్య, అంజయ్య, గ్రామపంచాయతీ కార్మికులు తదితరులు ఉన్నారు.

# ఆదరించండి...అధికారంలోకి వద్దాం : వీర్లపల్లి శంకర్

**జిల్లెడు చౌదరిగూడ, జులై 04,(ప్రభాతవార్త):** వచ్చే ఎన్నికల్లో ప్రజలందరు ఆదరిస్తే అధికారంలోకి వద్దామని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ అన్నారు. మంగళవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఇంద్రానగర్, పెద్ద ఎల్కిచర్ల గ్రామాల్లో ఆయా పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో శంకర్ మాట్లాడుతూ తమ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేస్తుందని అన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు జరిగిన అభివృద్ధి మాత్రమె గ్రామాల్లో ధర్శణమిస్తుందని అన్నారు. ప్రస్తుతం పాలిస్తున్న బీజెపి, బీఆర్ఎస్ పార్టీలు దొందు దొందే అని హెద్దవ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలు పక్కన పెట్టి ఇస్టానుసారంగ వ్యవహరిస్తున్నారని అన్నారు. అధిక ధరలతో పేద ప్రజలు కొట్టుమిట్టాడుతున్న ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పని తీరుపై ప్రజలు విసుగు చెందుతున్నారని ఆయన అన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలకు బీజెపి, బీఆర్ఎస్ పార్టీలకు బద్ది చెబుతారని పెర్కోన్నారు. ఈ కార్య



కాంగ్రెస్ పార్టీ కండువ కప్పి ఆహ్వానిస్తున్న వీర్లపల్లి శంకర్

క్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు. కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు వెంకటనర్సింహారెడ్డి, బీసి సెల్ మండల అధ్యక్షుడు వడ్డె వెంకట్‌రాములు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వేణు, మహిళ అధ్యక్షురాలు రజిత, మల్లెష్, ధామోదర్‌రెడ్డి, సలీమ్, అన్వర్, దస్తగిరి, రాములు, బాలయ్య, వెంకటయ్య, నర్సింహులు, యాదయ్య, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆశలు ఆకాంక్షలు నెరవేర్చడమే బిజెపి లక్ష్యం : దేవేందర్‌రెడ్డి



కందుకూరులో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి నాయకులు

**కందుకూరు, జులై 4, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర బిజెపి నూతన రథ సారథులుగా నియమితులైన కేంద్ర పర్యాటకశాఖ మాత్యులు కిషన్‌రెడ్డి, ఎన్నికల నిర్వాహన కమిటీ చైర్మెన్‌గా నియమితులైన శాసనసభ్యులు ఈటల రాజేందర్ గార్ల నాయకత్వంలో బిజెపి తెలంగాణ రాష్టంలో అజేయ శక్తిగా నిలుస్తుందని వచ్చే ఎన్నికలలో అధికారంలోకి రానున్నదని బిజెపి మహేశ్వరం అసెంబ్లీ కన్వీనర్ ఎల్మటి దేవేందర్‌రెడ్డి దీమా వ్యక్తం చేశారు. మంగళవారం మండల బిజెపి అధ్యక్షులు అశోక్‌గౌడ్ అధ్యక్షతన మండల కేంద్రంలలో ఏర్పాటు విలేకరుల సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాదనకై పోరాటాలు చేసిన ఈ నాయకులు తెలంగాణ ప్రజల అకాంక్షలను అపోసన చేసుకున్నారని అమరుల త్యాగాలు గుర్తించి వారికి అండగా నిలిచారన్నారు. అమరుల త్యాగాల పునాదులపైన ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో రెండు పర్యాయాలు అధికారం చేపట్టిన అనాటి టిఆర్ఎస్ ఈనాటి బిఅర్ఎస్ పార్టీ ప్రజల అశయాలను అకాంక్షలు నీరు కార్చిందని విమర్శించారు. రాబోయే రోజులలో విశేష రాజకీయ అవగాహన ఉన్న బిజెపి రాష్ట్ర నూతన రథసారదులు రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం కిషన్‌రెడ్డి, ఎన్నికల నిర్వహన కమిటి చేర్మెన్ ఈటల రాజేందర్ నాయకత్వంలో వచ్చే ఎన్నికలలో బిజెపి అధికారంలోకి రానున్న దని తెలంగాణ ప్రజల అశలు అకాంక్షలు నెరవేరుతాయని వారు ధీమా వ్యక్తం చేశారు. ముఖ్య మంత్రి కేసిఅర్ నాయకత్వంలో బిఅర్ఎస్ పార్టీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విదానాలను ఎండగడుతు ప్రజలను చైతన్యం చేయాలని నాయకులకు కార్యకర్తలకు సూచించారు. రాబోయే కాలం అతి ముఖ్యమైనదని నూతన రధసారదుల నాయకత్వాన్ని బలపరుస్తు బిజెపి కార్యకర్తలు పార్టీ అనుబంద సంఘాలు ప్రజలమద్యన ఉండి ప్రజల అకాంక్షలు నెరవేరేలా అమరుల త్యాగాలు వృదాకాకుండా బిజెపి విజయమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపు నిచ్చారు. మాజీ మండల అధ్యక్షులు కొత్తగూడ సర్పంచ్ సాద మల్లారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు సత్యనారా యణరెడ్డి, కొంతం జంగారెడ్డి, జిల్లా యువమోర్చా ప్రధానకార్యదర్శి దిలీప్ గౌడ్, కళ్ళెం సుదాకర్‌రెడ్డి, శ్రీనివాస్, బాలేష్, తదితరులు పాల్గొన్నారు.

## రోశయ్య సేవలు వెలకట్టలేనివి : వీర్లపల్లి శంకర్



రోశయ్య విగ్రహానికి నివాళులర్పిస్తున్న వీర్లపల్లి శంకర్, తదితరులు.

**షాద్‌నగర్, జూలై 04, (ప్రభాతవార్త) :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి రోశయ్య అందించిన సేవలను వెలకట్టలేనివని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, షాద్‌నగర్ నియోజకవర్గ ఇంఛార్జీ వీర్లపల్లి శంకర్ అన్నారు. మంగళవారం మాజీ ముఖ్యమంత్రి రోశయ్య జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని వాసవీ కన్యాకపరామేశ్వరి దేవాలయం ఆవరణలో ఉన్న రోశయ్య విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి వీర్లపల్లి శంకర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మాజీ ముఖ్యమంత్రి రోశయ్య గొప్ప రాజనీతుజ్ఞుడని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ యాదయ్యయాదవ్, మాజీ గ్రంథాలయ ఛైర్మన్ ఆగీరు రవికుమార్‌గుప్త, పీసీసీ సభ్యుడు బాబర్‌ఖాన్, పట్టణ అధ్యక్షుడు కె.చెన్నయ్య, ఐఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఘు, కొందుర్గు మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, యూత్ కాంగ్రెస్ అందె మోహన్, ఖాదీర్, ముబారక్, ఎస్టీ సెల్ తాలూకా అధ్యక్షుడు శ్రీనునాయక్, షర్బుద్దీన్, సీతారాం, బచ్చలి నరేష్, గోపినాయక్, నల్లమోని శ్రీధర్, శక్రు నాయక్, శ్రీను నాయక్, లింగారెడ్డిగూడ ఆశోక్, నవీన్, దేవేందర్, శేఖర్, మహేష్, రాజు, నాని తదితరులు పాల్గొన్నారు.

### ఆర్బీఐ క్విజ్ పోటీల్లో బూర్గుల జడ్పీహెచ్ఎస్ విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న అధికారులు, ఉపాధ్యాయులు

**షాద్‌నగర్, జూలై 04, (ప్రభాతవార్త) :** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఫైనాన్షియల్ లిటరసీ అనే అంశంపై జిల్లా స్థాయిలో నిర్వహించిన క్విజ్ పోటీల్లో ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని బూర్గుల జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు ఉత్తమ ప్రదర్శన కనబరిచారు. రంగారెడ్డి జిల్లా చిలుకూరు కేంద్రంగా నిర్వహించిన క్విజ్ పోటీలలో బూర్గుల పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రధన కనబర్చి ప్రథమ బహుమతి గెలుపొందినట్లు మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటప్ప తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్బీఐ నిర్వహించిన క్విజ్ పోటీల్లో జిల్లాస్థాయిలో ప్రథమ బహుమతి గెలవడం చాలా సంతోషంగా ఉందని, తమ విద్యార్థులు అత్యుత్తమంగా రాణించి బహుమతి గెలుపొందడం ద్వార తమ పాఠశాలకే గర్వకారణమని అన్నారు. ఉత్తమ ప్రదర్శన కనబర్చిన 10వ తరగతి విద్యార్థి చంద్రశేఖర్, 8వ తరగతి విద్యార్థి రాధాకృష్ణ లను, వారిని ప్రోత్సహిస్తూ వెంట ఉన్న ఉపాధ్యాయుడు జగదీశ్ లను పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్బీఐ అధికారులు శ్రీనివాస్, ఆర్ఎస్ఐటీ డైరెక్టర్ రమేష్, వివిధ ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రికార్డులను పరిశీలించిన ఎంపీడీవో విజయలక్ష్మి



రికార్డులను పరిశీలిస్తున్న ఎంపిడివో విజయలక్ష్మి

**యాచారం, జూలై 4 ప్రభాతవార్త** మండల పరిధిలోని గునగల్ గ్రామపంచాయితీకి సంబంధించిన రికార్డులను మంగళవారం ఎంపీడీవో విజయలక్ష్మి తనిఖీ చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన బీసీ రుణాల ధరఖాస్తుల పరిశీలన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యదర్శుల సమీక్షా సమావేశంలో ఆమె గునగల్ గ్రామపంచాయితీ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో ని పరిసరాల పరిశుభ్రత, తదితర అంశాలను గురించి అడిగి తెలుసుకున్నారు.

### బిఆర్ఎస్ పార్టీ యువ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

**యాచారం, జూలై 4 ప్రభాతవార్త :** నేడు ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలో జరగబోయే బిఆర్ఎస్ పార్టీ యువ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని బిఆర్ఎస్ ఎస్సీ సెల్ నాయకులు మండలి గోపాల్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఇ బ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్‌రెడ్డి(బంటి) పిలుపు మేరకు నిర్వహించే యువ సమ్మేళనాన్ని విజయవంతం చేసేందుకు గాను మండలం నుండి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో యువ సమ్మేళనానికి తరలిరావాలన్నారు.

### స్పోర్ట్స్ స్కూల్ ఎంపికకు పోటీలు

**యాచారం, జూలై 4 ప్రభాతవార్త :** ఈ నెల 6న తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశానికి సంబంధించి మండల స్థాయి పోటీలు(ఫిజికల్ ఎఫీషియన్సీ టెస్ట్) మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 4, 5వ తరగతి విద్యార్థులకు నిర్వహించనున్నట్లు మండల విద్యాశాఖ అధి.కారి వెంకటరెడ్డి తెలిపారు. 4వ తరగతిలో ఎంపిక చేయడానికి 1/9/2014 నుండి 1/8/2015 మధ్య జన్మించి ఉండాలన్నారు. 5వ తరగతిలో ఎంపిక కావడానికి 1/9/2013 నుండి 1/8/2014 మధ్యలో జన్మించి 4వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలన్నారు. మండల స్థాయిలో పాల్గొనే విద్యార్థులకు ఎత్తు, బరువు, 30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్టు, స్టాండింగ్ బ్రాడ్ జంప్, 800 మీటర్ల పరుగు పందెం, షటిల్ రన్, మెడిసిన్ బాల్‌త్రో, వర్టికల్ జంప్, ఫ్లెక్సిబిలిటీ టెస్ట్ నిర్వహించనున్నట్లు తెలిపారు. పోటీల్లో పాల్గొనే విద్యార్థులు ఖచ్చితంగా బర్త్ సర్టిఫికేట్, ఆధార్ కార్డు జీరాక్స్, కుల ధృవీకరణ పత్రం, స్కూల్ ప్రోగ్రెస్ రిపోర్టు, ఒక పాస్‌ఫోటో తప్పక తీసుకురావాలన్నారు. మండల స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఈ నెల 14న సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో జరుగు జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలకు యాచారం ఫిజికల్ డైరెక్టర్ దేవదాస్ 98666 91079, పిఇటి మహ్మద్ సాబేర్ 97015 05657లను సంప్రదించాలన్నారు

## పోలింగ్ కేంద్రాల పరిశీలన



**తలకొండపల్లి జూలై4,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో ఉన్న 39 పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ కృష్ణ,డిప్యూటీ తహసీల్దార్ సంతోష్,ఆర్ఐ మంజుల,మంగళవారం పరిశీలించారు.పోలింగ్ కేంద్రాలలో వెంటిలేషన్ ,కరెంటు, ఇంటర్నెట్ కనెక్షన్,డ్రింకింగ్ వాటర్,టాయిలెట్స్ పరిస్థితులపై ప్రత్యేక నివేదిక తయారు చేసి ప్రభుత్వానికి పంపించినట్లు తహసీల్దార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిలో చేరిన వివిధ పార్టీల నాయకులు

**తలకొండపల్లి జూలై4,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల కేంద్రంలోని పాతకొట తండా మరియు కడ్తాల్ మండలంలోని బాలాజీ నగర్ తండాల నుంచి వివిధ పార్టీల నాయకులు తిరుపతి నాయక్ అంజి ఆధ్వర్యంలో జాతీయ మాజీ బిసి కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి సమక్షంలో చేరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాంరెడ్డి,వీరయ్య,జిల్లా కార్యదర్శి శానమోని పాండు,జిల్లా కార్యవర్గ సభ్యులు పెరుమాళ్ల రాజు,ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బక్కి కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## పార్క్ ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన



ప్రహరీ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న చైర్మన్ చంద్రారెడ్డి

**కీసర జూలై4,ప్రభాతవార్త :** మున్సిపాలిటీ అభివృద్ధికి బిఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని చైర్మన్ చంద్రారెడ్డి పేర్కొన్నారు.మంగళవారం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డులో పార్క్ ప్రహరీ గోడ నిర్మాణానికి కౌన్సిలర్ గూడూరు సబిత ఆంజనేయులు గౌడ్‌తో కలిసి చైర్మన్ చంద్రారెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఎల్ఆర్ఎస్ నిధులు నుండి 14 లక్షల రూపాయలతో పనులు చేపట్టడం జరిగిందని నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మురళీ,నారాయణ ,మున్నేశ్వర రావు,లక్ష్మణ్,రమణ,రామారావు,నాని,సలీం,శ్రీనివాస్,శిరిష,భారతి,హంస,పద్మ,మాధవి,తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు దాతల సహకారం



రావిర్యాల పాఠశాల విద్యార్థులతో దాతలు, ఉపాధ్యాయులు

**జిల్లెడు చౌదరిగూడ, జులై 04,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని రావిర్యాల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు దాతలు తమ వంతు సహకారం అందించారు. షాద్‌నగర్ పట్టణానికి చెందిన విద్యాసాగర్ పాఠశాలలోని 150మంది విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిలు, పలకలు పంపిణీ చేశారు. అలాగె గ్రామానికి చెందిన నీల నర్సింహులు షూ పంపిణీ చేయగా సుధాకర్‌రెడ్డి పాఠశాలకు 50వేల అందజేయనున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులకు తమ వంతు సహకారం అందించిన దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని అన్నారు. గ్రామంలోని ప్రజలకు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఉమ. ఉప సర్పంచ్ వెంకటయ్య, శివకుమార్, భాస్కర్, కృష్ణయ్య, గోపాల్‌రెడ్డి, నీలయ్య, అనంతయ్య, జంగయ్య, రాములు. రామకృష్ణ, చంద్రయ్య, సుధకర్‌గౌడ్, శివ అనిల్, శివకరుణాకర్,రాములు, శ్రీవాణి, భాగ్యలక్ష్మీ, శివాజి తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద యువతకు స్ఫూర్తి ప్రధాత



కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మొయినాబాద్ మండలంలోని హిమాయత్‌నగర్ గ్రామంలో నిర్వహించిన స్వామి వివేకానంద వర్థంతి

**మొయినాబాద్, జూలై 4 ప్రభాతవార్త:** స్వామి వివేకానంద ఇచ్చిన సందేశాలు, సూక్తులు, ఆయన రచనలు నేటి యువతకు ఎంతో మేలు చేస్తాయని టిపిసిసి సభ్యుడు షాబాద్ దర్శన్ అన్నారు. మొయినాబాద్ మండలంలోని హిమాయత్‌నగర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ముందు ఉన్న స్వామి వివేకానంద విగ్రహం వద్ద వివేకానంద వర్థంతిని కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం షాబాద్ దర్శన్ మాట్లాడుతూ స్వామి వివేకానంద వంటి గొప్ప మహానుభావుడు మన దేశంలో పుట్టడం మనకు ఎంతో గర్వకారణమని అన్నారు. ఆయన యువతకు స్ఫూర్తి ప్రదాత అని, దేశ ప్రతిష్టను విశ్వవ్యాప్తం చేసిన చైతన్య మూర్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ చంద్రరెడ్డి, ఎంపిటిసిల ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడు పట్నం రామ్‌రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు మర్రి రవీందర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్‌లు కావలి రమేష్, శ్రీనివాస్ టిల్లు, బాబురావు, నాయకులు నరసింహ, రవి యాదవ్, బి.కుమార్, తల్లారి భిక్షపతి ముదిరాజు, పాల్గొన్నారు.

## వైభవంగా రెండో రోజు ఉత్కృష్ణ సోమయాగం

**శంకర్‌పల్లి, జూలై 04 ప్రభాతవార్త:** శంకర్‌పల్లి మండలంలోని ప్రొద్దుటూరు గ్రామ శివారుల్లోని ప్రగతి రిసార్టులోని ప్రగతి సుధామలో రెండవ రోజు ఉత్కృష్ణ సోమయాగం మంగళవారం నాడు ఎంతో వైభవవోపేతంగా నిర్వహించారు. ప్రగతి రిసార్ట్స్ చైర్మన్ డాక్టర్ జిబికె రావు, ఎండి అంజయ్‌చంద్ర దంపతులు పూజలో పాల్గొన్నారు. యజ్ఞ సంకల్పం, త్రై ధాతవీయ యాగం, మధుపర్కం, ఉఖాసంభారణం, వాయు వ్యాపశు యాగం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలు ఈ నెల 13వ తేదీ వరకు నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు.



ప్రగతి రిసార్టులోని ప్రగతి సుధామలో రెండవ రోజు మంగళవారం వైభవంగా జరిగిన ఉత్కృష్ణ సోమయాగం

## పంచాయతీ కార్మికుల సమ్మెను జయప్రదం చేయండి

**-సిఐటియు జిల్లా కార్యదర్శి రామకృష్ణ**



పూడూరు ఎంపిడిఓ ఉమాదేవికి వినతి పత్రాన్ని అందజేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులు

**పూడూరు, జూలై 4, ప్రభాతవార్త :**
పంచాయతీ కార్మికుల డిమాండ్ల సాధనకోసం ఈ నెల 6వతేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే నిరవధిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి పి రామకృష్ణ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం పూడూరు మండల గ్రామపంచాయతీ కార్మికులతో కలిసి ఎంపిడిఓ ఉమాదేవికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిఓ నెంబర్ 60 ప్రకారం నిర్ణయించిన వేతనాలను ప్రభుత్వం అమలు చేయలేదని ఆరోపించారు. పంచాయతీ ఉద్యోగ, కార్మికుల న్యాయమైన డిమాండ్ల సాధనకు ఉద్యోగ, కార్మిక సంఘాల జేఏసి అద్వర్యంలో ఈ నెల 6నుండి నిర్వహించే నిరవధిక సమ్మెకు ప్రజలు, ఉద్యోగులు, ఇతర కార్మిక సంఘాలు సంఘీభావం తెలిపి జయప్రదం చేయాలని కోరారు.

## రాష్ట్రస్థాయి క్విజ్‌పోటీలకు విద్యార్థుల ఎంపిక



**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**
రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యతపై అఖిల జాతీయ క్విజ్ పోటీలను నిర్వహించడం జరిగిందని జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రాంబాబు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 150 ప్రభుత్వ పాఠశాలల నుండి 300 నామినేషన్లు అందినవని, జూన్17 నుండి మండల స్థాయిలో విద్యార్థులతో క్విజ్ పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. 13 పాఠశాలల నుండి 26 మంది విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక అయినారని మంగళవారం వికారాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల (బాలికలు) యందు జిల్లాస్థాయి పోటీలు నిర్వహించి ఇద్దరు విద్యార్థులను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఇందులో స్టేట్ మోడల్ స్కూల్, పూడూర్ విద్యార్థులైన ఎన్.ప్రవీణన కుమార్, సాదియా ఇస్మాయిల్ ఈనెల 10వ తేదిన జరుగు రాష్ట్ర స్థాయి ఆర్థిక అక్షరాస్యతపై నిర్వహించే క్విజ్ పోటీలలో పాల్గొనున్నట్లు తతెలిపారు. జిల్లాలో నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ఆర్బిఐ ప్రతినిధి సర్టిఫికెట్లు అందించడం జరిగిందని నగదు బహుమతులు కూడా అందజేయడం జరుగుతుందని రాంబాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఆర్బిఐ ప్రతినిధులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## రైలు ప్రమాదంలో గాయపడ్డ గొర్రెల పరిశీలన

**-జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ అనిల్ కుమార్**



వివరాలు సేకరిస్తున్న జిల్లా పశువైద్యాధికారి అనిల్ కుమార్

**ధారూర్ జూలై4, ప్రభాతవార్త :**
ధారూర్ మండల పరిధిలోని ధారూర్ స్టేషన్‌లో ఇటీవల హుబ్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఢీకొన్ని గాయపడ్డ గొర్రెలను జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ అనిల్ కుమార్ మంగళవారం పరిశీలించారు. గొర్రెల యజమాని కురువ కిష్టయ్య ఇంటికి వెళ్లి వివరాలను సేకరించారు. అనంతరం గ్రామపంచాయతీ తీర్మానం తీసుకున్నారు. గొర్రెల యజమాని కురువ కిష్టయ్య, తమను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకట్రాంరెడ్డి, మండల పశు వైద్యాధికారి డాక్టర్ హరిప్రియ (ఇంచార్జీ) బాబురావు, అనంతి పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలను సందర్శించిన అధికారి

**-సమస్యలను పరిష్కరించేలా చర్యలు : డిటిడబ్ల్యూఓ కోటాజి**



**చౌడపూర్ జూలై4, ప్రభాతవార్త :**
మండల పరిధిలోని కొత్తపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాలను మంగళవారం డిటిడబ్ల్యుఓ కోటాజి సందర్శించారు. సోమవారం విద్యార్థులు చేపట్టిన ధర్నాకు స్పందించి అధికారి పాఠశాలను సందర్శించి విద్యార్థుల సమస్యలను తెలుసుకున్నారు. పాఠశాలలోని వంటగది, కూరగాయలు, బియ్యాన్ని పరిశీలించారు. భోజనాల నాణ్యత గురించి విద్యార్థుల ద్వారా వివరాలు సేకరించారు. విద్యార్థుల సమస్యలపై సమావేశం నిర్వహించి వార్డెన్ బాలచంద్ర పనితీరు, భోజనంలో నాణ్యత ఉపాధ్యాయ సమస్యలపై వివరాలు సేకరించిపై అధికారులకు నివేదిక అందించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేలా చర్యలు చేపడతామని కోటాజి అన్నారు.

## డిప్యూటీ కలెక్టర్‌ను కలిసిన మండల నాయకులు

**బొంరాస్‌పేట్, జూలై4, ప్రభాతవార్త :**
వికారాబాద్ జిల్లా డిప్యూటి కలెక్టర్ లింగ్యానాయక్‌ను మంగళవారం బొంరాస్‌పేట్ మండల నాయకులు సేవాలాల్ సంఘం అధ్యక్షులు దేశ్యానాయక్, గిరిజన నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన తాండలలో ఉన్న రోడ్లు తదితర సమస్యల గురించి మాట్లాడటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సంఘం నాయకులు చందులాల్, నరసింహనాయక్, వినోద్, తదితరులు పాల్గొన్నారు.



డిప్యూటీ కలెక్టర్‌ను కలిసిన నాయకులు

# కాంగ్రెస్ గూటికి చేరుకుంటున్న ఇతర పార్టీల నాయకులు

**నాయకులను పార్టీలోకి ఆహ్వానించిన వీర్లపల్లి శంకర్**



కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న గిరాయిగుట్ట తాండ ఇతర పార్టీల నాయకులు

**షాద్‌నగర్, జూలై 04, (ప్రభాతవార్త) :**
ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని గిరాయిగుట్టతాండ గ్రామ పంచాయతీలోని బీఆర్ఎస్ బీజేపీ పార్టీల నాయకులు దాదాపు 30 మంది మంగళవారం ఆదివాసి గిరిజన కాంగ్రెస్ రవినాయక్, తాలూకా ఛైర్మన్ శ్రీనునాయక్ ఆధ్వర్యంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరుతున్న వారికి ఆయన పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ... రాబోయే రోజుల్లో నియోజకవర్గంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని అన్నారు. రాష్ట్రం ప్రస్తుత బీఆర్ఎస్ పార్టీ పాలనతో ప్రజలు విసిగిపోయారని, కుటుంబ పాలనతో రాష్ట్రం అప్పుల పాలైందని ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. నియోజకవర్గంలో మళ్లీ కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం తీసుకురావడమే తమ లక్ష్యమని అన్నారు. పార్టీలో చేరిన వారిలో వార్డు సభ్యుడు జగన్‌నాయక్, ఏ.రాజునాయక్, శ్రీనునాయక్, నవీన్‌నాయక్, శ్రీనునాయక్, దసరా బుల్లెట్ శ్రీను, రవినాయక్, రమేష్ నాయక్, రామ్‌నాయక్, శ్రీకాంత్‌నాయక్, మోహన్ నాయక్, నరసింహా, దశరథ్, గోపాల్, రవి, హనుమంత్, మంగ్యా, గ్రూప్ల, శ్రీకాంత్, నరేష్, వెంకటేష్, నరేష్, బాబు, హనుమంతు, తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గోపాల్‌నాయక్, తాలూకా ఉపాధ్యక్షుడు రమేష్‌నాయక్, మండల వర్కింగ్ ప్రసిడెంట్ కుమార్‌నాయక్, సంజునాయక్, గణేష్‌నాయక్, నరేష్‌నాయక్, శంకర్‌నాయక్, లచ్చు నాయక్, రామ్‌దాస్ నాయక్, శంకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ స్కాలర్‌షిప్, ఫీజు రియింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలి

**-రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు కందాడి శ్రీరాం**



జిల్లా ఆధనపు కలెక్టర్ తిరుపతి రావుకు వినతీ పత్రాన్ని అందజేస్తున్న ఎబివిపి నాయకులు

**ఇబ్రహీంపట్నం, జులై 4, ప్రభాతవార్త:**
పెండింగ్‌లో ఉన్న రూ.5,300కోట్ల ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు కందాడి శ్రీరాం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఎబివిపి ఆధ్వర్యంలో దర్నా కార్యక్రమం నిర్వహించి ఆధనపు కలెక్టర్ తిరుపతి రావుకు వినతీ పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో ఎంతో మంది పేద, మద్యతరగతి విద్యార్థులు ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్‌షిప్‌లపై ఆధారపడి చదువుతున్నారని వారికి సకాలంలో విడుదల చేయకుండా విద్యార్థులకు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్‌షిప్‌లు సకాలంలో రాకపోవడంతో మేనేజ్మెంట్లు ఫీజు కట్టిన తరువాతే సర్టిఫికేట్లు ఇస్తామని విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు దీంతో సకాలంలో సర్టిఫికేట్లు అందక ఉన్నత విద్యకు దూరమవుతున్నా ప్రభుత్వాం పట్టించుకొకపోవండం దుర్మార్గమని ఆయన తీవ్రంగా విమర్శించారు. జిల్లా అధనపు కలెక్టర్‌కు ఎబివిపి నాయకులు పెండింగ్‌లో ఉన్న రూ.5,300కోట్ల ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్‌షిప్‌లు, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో మౌళిక వసతులు, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను వెంటనే భర్తీ చేయాలని అదేవిదంగా అనుమతులు లేకుండ అక్రమంగా నడుస్తూ అధిక ఫీజులు వసుల్ చేస్తున్న ప్రైవేటు, కార్పోరేటు విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్లతో కూడిన వినతీ పత్రాన్ని అందజేశారు. ఈ దర్నా కార్యక్రమంలో హైదరాబాదు సవఘటన మంత్రి విష్ణువర్ధన్, రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యుల అక్యారి మహేష్, విభాగ్ కన్వీనర్లు సూర్య ప్రకాష్, శామ్ కిరణ్, జిల్లా కన్వీనర్లు సాయియి చరణ్, మహేష్, సిద్దార్థ్, గ్రేటర్ హైదరాబాద్ జాయింట్ సెక్రేటరీ వంగా సంజీవ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివ, కృష్ణ, హనుమాన్, ప్రదీప్ తదితరులున్నారు.

# శంభ దేవుని ఆలయం కూల్చిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి



శంభదేవుని ఆలయంను ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మోకిలా పోలీసులకు ఫిర్యాదు చేసిన గ్రామస్తులు

**శంకర్‌పల్లి, జూలై 04 ప్రభాతవార్త:**
శంకర్‌పల్లి మండలంలోని టంగుటూరు గ్రామంలో ఉన్న శంభదేవుని ఆలయం (శివాలయం)ను ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆ గ్రామ ప్రజలు మోకిలా పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. సర్వే నెంబర్ 453లో రెండు ఎకరాల భూమిలో ఈ ఆలయం విస్తరించి ఉంది. భూ యజమానుదారులైన ముస్లింలు ఆ గుడికి ఎటువంటి దాడి జరగకుండా దాదాపు 300 సంవత్సరాల నుంచి కాపాడుతున్నారు. అయితే కొన్ని అనివార్య కారణాల వల్ల ఈ భూమిని గత ఏడాది విక్రయించారు. గత నాలుగు రోజుల కిందట ఆ భూమి కొనుగోలు దారుడు గ్రామస్తులకు గానీ, గ్రామ పెద్దలకు గాని చెప్పకుండా, ఎటువంటి సమాచారం ఇవ్వకుండా గుడిని ధ్వంసం చేశారు. ఈ విషయం తెలుసుకున్న మండల పరిధిలోని బిజెపి మండల అధ్యక్షుడు రాములు గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సున్నపు వసంతం గ్రామస్తులకు మద్దతుగా నిరసన తెలిపారు. గుడి పున:ప్రతిష్టకు మద్దతుగా నిలుస్తామని అన్నారు. ఈ దుశ్చర్యకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ మోకిలా పోలీస్ స్టేషన్‌లో గ్రామస్తులతో కలిసి ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రంగారెడ్డి, టంగుటూరు గ్రామస్తులు బద్దం నరసింహారెడ్డి, అకంగల జంగయ్య, బద్దం రంగారెడ్డి, నరసింహారెడ్డి, యువజన నాయకులు ప్రకాష్ అప్ప, ప్రవీణ్‌రెడ్డి, సాయికుమార్, ప్రశాంత్‌రెడ్డి, పూర్ణచందర్, సాయిరాం రెడ్డి, శశికాంత్‌రెడ్డి, చంటి తదితరులు పాల్గొన్నారు.

## మాల మహానాడు జిల్లా అధ్యక్షుడిగా మోహన్‌కృష్ణ



ఉప్పరిపల్లి గ్రామ నాయకులు పొలమొల్ల ఎర్ర మోహన్‌కృష్ణను జిల్లా మాలమహానాడు అధ్యక్షులుగా నియమించి పత్రాన్ని అందజేసిన మాలమహానాడు జాతీయ అధ్యక్షులు జి.చెన్నయ్య, పాల్గొన్న తదితరులు

**శామీర్‌పేట, జూలై 4, ప్రభాతవార్త**
మేడ్చల్ జిల్లా మాలమహానాడు అధ్యక్షులుగా పొలమొల్ల ఎర్ర మోహన్‌కృష్ణ (ఉప్పరిపల్లి) నియమితులయ్యారు. మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి.చెన్నయ్య చేతుల మీదుగా మోహన్‌కృష్ణ జిల్లా అధ్యక్షులుగ నియమితులై నియామక పత్రాన్ని అందుకున్నారు. మంగళవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని ఉప్పరిపల్లిలో జరిగిన మాలమహానాడు ముఖ్య నాయకుల సమావేశంలో మోహన్‌కృష్ణను జిల్లా నూతన అధ్యక్షులుగా నియామకం కోసం ఏకగ్రీవంగ నాయకులు, కార్యకర్తలు ఎన్నుకోవటం జరిగిందన్నారు. దీంతో ఆయను జిల్లా అధ్యక్షులుగా నియమిస్తూ నియామక పత్రాన్ని జాతీయ అధ్యక్షులు జి.చెన్నయ్య అందజేశారు. ఈ సందర్భంగ మాలమహానాడు జాతీయ అధ్యక్షులు జి.చెన్నయ్య ఉప్పరిపల్లి గ్రామాన్ని సందర్శించి ఈ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ మాలమహానాడు పటిష్టత కోసం కమిటీలను నియమిస్తున్నట్లు పేర్కొన్నారు. నిస్వార్ధంతో మాలమహానాడు సంఘం బలోపేతం కోసం కృషి చేయాలని జాతీయ అధ్యక్షులు జి.చెన్నయ్య జిల్లా నూతన అధ్యక్షులు మోహన్‌కృష్ణకు సూచించారు. మాలమహానాడు సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని ఆయన సూచించారు. ఆయనతో పాటు మాలమహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మన్నె శ్రీధర్ కూడ ఆయనతో పాటు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట మండల జడ్పీటిసి ఎం.అనితలాలయ్య, మండల దళితసేన అధ్యక్షులు వి.మురళి, జిల్లా నాయకులు బి.నాగరాజు, కె.లింగం, బాలేశ్, బి.వెంకటేశ, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సిసి కెమెరాల ఏర్పాటుతో నేరాల అదుపు : ఎస్ఐ రవిగౌడ్



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ రవిగౌడ్.

**కొడంగల్, జూలై4, ప్రభాతవార్త :**
కొడంగల్ మండల పరిధిలోని పెద్దనందిగామ గ్రామంలో ఎస్ఐ రవిగౌడ్ ఆధ్వర్యంలో కమ్యూనిటీప్రోగ్రామ్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కమ్యూనిటీ ప్రోగ్రామ్‌లో భాగంగా సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలు, దొంగతనాలను తగ్గించవచ్చు అని కెమెరాల ప్రాముఖ్యతను ప్రజలకు వివరించారు. గ్రామంలోకి అనుమానితులుఎవరైన వస్తే సీసీ కెమెరాల వలన అటువంటి వారిని గుర్తించవచ్చని అన్నారు. ఒక సీసీ కెమెరా ఏర్పాటు వందమంది పోలీస్‌లతో సమానం అని 24గంటల పాటు కెమెరా పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్, ఎఎస్ఐ శ్రీహరి, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## నేడే బిఆర్ఎస్ యువ సమ్మేళనం

**ఇబ్రహీంపట్నం, జులై 4, ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద సాయంత్రం 3:00గంటలకు నియోజకవర్గ స్థాయి బిఆర్ఎస్ పార్టీ యువసమ్మేళనం నేడే జరగనుందని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి(బంటి) తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి గడపకు తీసుకెల్లానని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుండి నాయకులు, కార్యకర్తలు, యువత, విద్యార్థి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునాచ్చారు.

## విద్యార్థులకు ట్యాబుల ద్వారా విద్యాబోధన



ట్యాబు ద్వార బోధన చేస్తున్న ఉపాధ్యాయులు.

**కొడంగల్, జూలై4, ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉపాధ్యాయులకు ట్యాబులు పంపిణీ చేయడం వలన విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. ట్యాబుల ద్వార పాతకొడంగల్ పాఠశాలలో విద్యార్థులకు విద్యాబోధన నిర్వహించారు. మధ్యాహ్న భోజనం, ఉపాధ్యాయులు విద్యార్థుల హజరు, మూల్యాంకనం తదితర వివరాలను పొందుపరుచుటకు ఉపయోగపడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధికి సర్పంచ్ సహాయం

**దోమ. జులై 4 ప్రభాతవార్త :**
పాఠశాలను అభివృద్ది చేయుటకు గ్రామ సర్పంచ్ ముందుకు వచ్చాడు. పాఠశాలకు వచ్చే విద్యార్థులకు బస్సు సౌకర్యము లేక పోవడంతో తాను స్వంతంగా ఆటోను పెట్టి విద్యార్థులను పాఠశాలకు తీసుకు వచ్చేందుకు ప్రయత్నిస్తునాడు. ఈ విషయము దోమ మండల పరిదిలోని మెట్టుగడ్డ తాండా ప్రాథమిక పాఠశాల జరిగింది. పాఠశాల మారుమూలన ఉండటముతో చుట్టు పక్కన తాండా విద్యార్థులు పాఠశాలకు వచ్చేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయంపై గ్రామ సర్పంచ్ లక్ష్మన్‌నాయక్ విద్యార్థులకు రవాణ సౌకర్యము ఏర్పాటు కోసం ఆటోను ఏర్పాటు చేసి విద్యార్థులను పాఠశాలకు తీసుకు వస్తున్నారు. ఈ సౌకర్యముతో పాటు తాండా యువకులు కలిసి పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భముగ ఎంయివో హరిశ్చందర్ ముఖ్యఅతిదిగా హజరై మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి సర్పంచ్, యువకులు ముందుకు రావడం సంతోషకరమని అన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో హరితహారంలో బాగంగా మెక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కిష్టాపూర్ పాఠశాల కాంప్లెక్స్ ప్రదానోపాధ్యాయులు మహేంద్రబహద్దుర్, ఉపసర్పంచ్ రవి, పాఠశాల చైర్మెన్ చాందిబాయి, ప్రదానోపాధ్యాయులు సత్యనారాయణ, సిఆర్‌పి రెడ్యానాయక్, ఉపాధ్యాయులు, రాకేశ్, తాండా ప్రజలు పాల్గొన్నారు.

## చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి

**దోమ జులై 4 ప్రభాతవార్త :**
చేపలు పట్టేందుకు వెళ్ళి చెరువులో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని అయినాపూర్ గ్రామము చెరువులో మంగళవారం నాడు జరిగింది. ఎస్ఐ విశ్వజన్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని మోత్కూర్ గ్రామ పంచాయతీ చెంచు కాలనీకి చెందిన సుక్కయ్య ('40) సోమవారం నాడు రాత్రి తాగిన మైకంలో తన బార్య వెంకటమ్మతో తెలిపి చెరువులో చేపలు పట్టుకు వస్తానని చెప్పాడు. దింతో తన బార్య వెంకటమ్మ, తన అన్న మదాన్ సాయిలు చేపలకు ఈ రాత్రి వద్దని, ఉన్నకాడికి సరిపెట్టుకొందామని తెలిపినారు. అయినా వారి మాట వినకుండా చేపలు పట్టేందుకు వెళ్ళినాడు. మంగళవారం నాడు తిరిగి ఇంటికి రాకపోవడంతో చుట్టు పక్కల వెతికినారు. చెంచు కాలనీకి దగ్గరలో ఉన్న అయినాపూర్ చెరువు గడ్డపై చెప్పులు, బట్టలు కనిపించడంతో చెరువులోకి దిగి మద్యాహ్నం వరకు వెతకగా మృత దేహం లభ్యమైంది. ఈ విషయంపై మృతుని అన్న సాయిలు పోలిసులకు పిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ విశ్వజన్ తెలిపారు.

## మేడ్చల్ జాతీయ రహదారిపై యూటర్న్‌ను తెరిపించాలి

**-ట్రాఫిక్ సిఐకి మహేందర్‌రెడ్డి వినతి**




మేడ్చల్ ట్రాఫిక్ సిఐ నర్సింహారెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న బిఆర్ఎస్ మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ మహేందర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ దీపిక నర్సింహారెడ్డి

**మేడ్చల్, జులై 4. ప్రభాతవార్త :**
మేడ్చల్ పట్టణంలోని 44వ జాతీయ రహదారిపై యూ టర్న్ మూసివేయడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బిఆర్ఎస్ మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ మహేందర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని 44వ జాతీయ రహదారిపై క్లాసిక్ దాబా వద్ద మూసి వేసిన యూటర్న్‌ను తిరిగి ప్రారంభించాలని మేడ్చల్ మున్సిపల్ చైర్మన్ దీపిక నర్సింహారెడ్డితో మహేందర్‌రెడ్డి మేడ్చల్ ట్రాఫిక్ సిఐ నర్సింహారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారిపై గత కొన్ని సంవత్సరాలుగా మూసివేసిన యూటర్న్‌తో పట్టణ ప్రజలు, ముఖ్యంగా మున్సిపాలిటిలోని 5వ, 16వ వార్డుల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ యూటర్న్‌ను మూసి వేయడంతో మేడ్చల్ చెక్‌పోస్టు వరకు వెళ్లి తిరిగి రావాల్సివస్తుందని తెలిపారు. వెంటనే ఈ యూటర్న్‌ను తెరిపించే విదంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వార్డు కౌన్సిలర్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు నర్సింహారెడ్డి, నాగరాజు, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రోశయ్య ఓ గొప్ప రాజనీతిజ్ఞుడు



రోశయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్

**షాబాద్, జూలై 4, ప్రభాతవార్త :**
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య ఓ గొప్ప రాజనీతిజ్ఞుడని, ఆదర్శవాది అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కావలి చంద్రశేఖర్ కొనియాడారు. మంగళవారం రోశయ జయంతి సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రోశయ్య లేని లోటు కాంగ్రెస్‌కు, తమకు తీరని లోటని ఆవేధన వ్యక్తం చేశారు. ప్రధానమైన ఆర్థికశాఖలో రోశయ్య అత్యుత్తమ సేవలు అందించారన్నారు. చేపట్టిన ప్రతి పదవికి రోశయ్య వన్నె తెచ్చారని కొనియాడారు. సమయస్ఫూర్తికి రోశయ మారుపేరని, ఆయన గొప్ప అనుభవం గల నాయకుడిని తెలుగుజాతి కోల్పోయిందన్నారు. ఆయన సేవలను కాంగ్రెస్ పార్టీ ఎన్నటికి మరవదని, ఆయన చూపిన మార్గం తమకు ఆదర్శమన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీ కుమ్మరి చెన్నయ్య, సర్పంచ్ ప్రతాప్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ఆంజనేయులుగౌడ్, నాయకులు మల్లేష్, ఖుద్దూస్, జంగయ్య, శేఖర్, విఠల్‌రెడ్డి, గౌరీశ్వర్, మల్లయ్యగౌడ్, ప్రభాకర్‌రెడ్డి, ఆంజనేయులు, మల్లేష్, కుమార్, అక్బర్, శ్రీకాంత్, మహేందర్, కృష్ణారెడ్డి, నర్సింలు, మల్లేష్ తదితరులు ఉన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**కోట్‌పల్లి, జూలై 04, ప్రభాతవార్త :**
కోట్‌పల్లి మండల పరిధిలోని ఎన్కెపల్లి గ్రామానికి చెందిన హన్మయ్య ఆనారోగ్యంతో మృతి చెందాడు వారి కుటుంబానికి రూ,5000 రూపాయల ఆర్థిక సాయం వడ్లనందు ఫౌండేషన్ ద్వారా మంగళవారం నాడు వారి సభ్యులు వారి హన్మయ్య బార్య సుక్కమ్మకు ఆర్థికం అదజేశారు, ఈ కార్యక్రమంలో నర్సపూర్ ప్రకాష్, యువకులు రవి సల్మాన్ రాజు, శ్రీ ్ర, పైల్వాన్, తదితరులు ఉన్నారు.

## టంగుటూరు గ్రామ కాంగ్రెస్ నూతన కమిటీ ఎన్నిక



నూతనంగా ఎన్నికైన టంగుటూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ కమిటీ

**శంకర్‌పల్లి, జూలై 04 ప్రభాతవార్త:**
శంకర్‌పల్లి మండల పరిధిలోని టంగుటూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీని మండల అధ్యక్షుడు జనార్ధన్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి రవీందర్‌రెడ్డిల ఆధ్వర్యంలో మంగళవారం ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షుడిగా బద్దం రంగారెడ్డి, ఉపాధ్యక్షులుగా మంకి జైరాజ్, తలారి శ్రీనివాస్, సెక్రటరీలుగా కోడి విష్ణు, వడ్ల రాఘవేందర్, బద్దం హరీశ్వర్‌రెడ్డి, జనరల్ సెక్రటరీగా లక్ష్మారెడ్డి, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్‌గా బొమ్మిడి మల్లారెడ్డి, ఎన్ఎస్‌యుఐ ప్రెసిడెంట్‌గా శేరిగూడెం క్రిష్ణ, ఒబిసి సెల్ ప్రెసిడెంట్‌గా బీరగూడెం మల్లేష్, ఎస్‌సి సెల్ ప్రెసిడెంట్‌గా ఎ.అశోక్, మైనార్టీ సెల్ ప్రెసిడెంట్‌గా ఎండి అంజద్, మైనార్టీ సెల్ వైస్ ప్రెసిడెంట్‌గా మోసిన్, టంగుటూర్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్‌గా కె.రమేష్, బిసి సెల్ ప్రెసిడెంట్‌గా ఎస్.రామకృష్ణలు ఎన్నికయ్యారని వారు ఒక ప్రకటనలో తెలిపారు.

## కొమురయ్య త్యాగం మరువలేనిది

**రంగారెడ్డిజిల్లా ప్రతినిధి, హైదరాబాద్, జూలై 04, (ప్రభాతవార్త) :**
తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 77వ వర్ధంతిని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర బీసీ ఫ్రంట్ ఛైర్మన్ గొరిగ మల్లేష్‌యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర బీసీ ఫ్రంట్ ఛైర్మన్ మాట్లాడుతూ... తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు తెలంగాణ తొలి అమరుడు భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం నాటి రజాకారుల దేశముకుల భూస్వాముల అఘాయిత్యాలను సేవించిన గొప్ప వీరుడు దొడ్డి కొమురయ్య అని ఆయన కొనియాడారు. నేటి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం దొడ్డి కొమురయ్య అమరత్వం స్ఫూర్తి అయిందని మల్లేష్ యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి కొత్త కురుమ శివకుమార్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మంద వెంకటేష్ ఆదిభట్ల మున్సిపాలిటీ వైస్ ఛైర్మన్ కోరికలమ్మ జంగయ్య మాజీ జడ్పీటీసీ పొట్టి ఐలయ్య, మంచాల మండలం టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రమేష్ శుభసం నాయకులు కాళ్ల గణేష్, కాల రమేష్, బండరాజు గొరిగి రమేష్ బండకుమార్, చింత రఘుపతి తదితరులు నాయకులు పాల్గొన్నారు.



కొమురయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అధికారులు, తదితరులు